Merry Christmas
పాఠకులకు, ప్రకటన కర్తలకు, జర్నలిస్టు మిత్రులకు, అధికారులకు, నాయకులకు, విద్యావేత్తలకు, న్యాయవాదులకు, వ్యాపార వాణిజ్యవేత్తలకు, కాంట్రాక్టర్లకు, కవులకు, కళాకారులకు, మహిళామణులకు ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు..
క్రిస్మస్ పండుగ సందర్భంగా బుధవారం కార్యాలయాలనికి సెలవు. పున: దర్శనం గురువారం..
- వరంగల్ వాయిస్ యాజమాన్యం

# వరంగల్ వాయిస్
Evening Daily


సంపుటి : 04 | సంచిక : 90
పేజీలు : 06 | వెల: రూ.5/-
మంగళవారం
డిసెంబర్ 24, 2024

www.epaper.warangalvoice.net | www.warangalvoice.net

# పైసలిచ్చుకో.. పర్మీషన్ పుచ్చుకో




వివరాలు 2లో..



- అడ్డగోలుగా పుట్టుకొస్తున్న భవంతులు
- అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ
- ఫిర్యాదు చేసిన ప్రజా సంఘాలపైనే కమిషనర్ ఆగ్రహం
- ఆమెపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజా సంఘాలు
- సీఎం, మునిసిపల్ డైరెక్టర్ కు ఫిర్యాదు

దినదినాభివృద్ధి చెందుతున్న వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజురోజుకూ పెరగడం ఆందోళన కలిగిస్తోంది. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. బరితెగించిన బల్దియా టౌన్ ప్లానింగ్ అధికారులు పైసలిచ్చుకో.. పర్మీషన్ పుచ్చుకో అన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఫిర్యాదులున్నాయి. నగరంలో సాధారణ పౌరులు చిన్నపాటి షెడ్డును నిర్మించినా అక్రమ నిర్మాణం అంటూ కూల్చివేస్తున్న గ్రేటర్ అధికారులకు ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ పద్ధతిలో నిర్మిస్తున్న బహుళ అంతస్తుల భవనాలు కనిపించకపోవడం గమనార్హం. అయితే అక్రమ నిర్మాణాలపై కొరడా ఝులిపించాల్సిన బల్దియా కమిషనర్ అందుకు విరుద్ధంగా వ్యవహరించడం వివాదాస్పదంగా మారింది. టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమాలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ప్రజా సంఘాల నాయకులపైనే కమిషనర్ ఒంటి కాలుపై లేవడం చర్చనీయాంశంగా మారింది. ఉన్నతాధికారులే అక్రమాలకు వంతపాడుతున్నట్లు ఆమె వ్యవహార శైలి ఉందంటూ ప్రజా సంఘాల నేతలు మండిపడుతున్నారు.

- వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి




2లో..

## క్రిస్మస్ వేడుకలకు సిద్ధం

- రంగురంగుల విద్యుత్ దీపాల్లో చర్చిలు
- ఆసియాలోనే రెండో అతి పెద్ద చర్చి



8లో..

## అమిత్ షాను భర్తరఫ్ చేయాలి

- ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న బీజేపీ
- ఎమ్మెల్యే కడియం శ్రీహరి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన, కలెక్టర్ లకు ఫిర్యాదు

Welcome to
Biryani Festival
22-12-2024 to 02-01-2025




HOTEL RATNA
A Luxury Hotel with Boarding & Lodging
MG Road, Pochammaidan, Warangal. (TG) © 701336441
We Accept Outdoor Catering Services: 9014715998



# పైసలిచ్చుకో.. పర్మీషన్ పుచ్చుకో

- అడ్డగోలుగా పుట్టుకొస్తున్న భవంతులు
- అక్రమ నిర్మాణాలకు అధికారుల అండ
- ఫిర్యాదు చేసిన ప్రజా సంఘాలపైనే కమిషనర్ ఆగ్రహం
- ఆమెపై చర్యలు తీసుకోవాలంటున్న ప్రజా సంఘాలు
- సీఎం, మునిసిపల్ డైరెక్టర్ కు ఫిర్యాదు



**వరంగల్ వాయిస్, వరంగల్ ప్రతినిధి :** వరంగల్ మహా నగర పాలక సంస్థ పరిధిలోని పలు ప్రాంతాల్లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా గ్రేటర్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నా అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. నగరంలోని అసలే అనుమతులు తీసుకోకుండా వెలుస్తున్న భవనాలు కొన్నైతే, తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణాలకు ఎలాంటి పొంతన లేకుండా నిర్మాణాలు చేపడుతున్నవి మరి కొన్ని. ఇలా అడుగడుగునా నిబంధనలను అతిక్రమిస్తున్నా బల్దియా అధికారులు మాత్రం మామూళ్ల మత్తులో తేలుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారుల చేయి తడుపనిదే నగరంలో భవన నిర్మాణం చేపట్టే పరిస్థితులే లేవు.


### ఫిర్యాదు చేస్తే దూషణలా..

మహా నగరపాలక సంస్థ పరిధిలో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేస్తే వాటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన మునిసిపల్ కమిషనర్ ఫిర్యాదు దారులకే పరోక్షంగా హెచ్చరికలు జారీ చేయడం వివాదాస్పదంగా మారింది. నగరంలో అనుమతి లేని భవనాలపై చర్యలు తీసుకోవాలంటూ గ్రీవెన్స్ లో ప్రజా సంఘాల ప్రతినిధులు ఫిర్యాదు చేస్తే ముందు మీరు ఉంటున్న భవనం అనుమతి పత్రాలు చూపెట్టాలని డిమాండ్ చేయడం ఆమె అవగాహన లేమికి నిదర్శనమంటున్నారు. కమిషనర్ వ్యవహార శైలి అక్రమార్కులకు అంటకాగినట్లుగా ఉందంటున్నారు. ఆమె అండతోనే టౌన్ ప్లానింగ్ అధికారులు రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారని, చేయి తడుపనిదే ఫైలు ముందుకు కదుపడం లేదంటూ విమర్శిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ పద్ధతిలో జేబులు నింపుకుంటున్న టౌన్ ప్లానింగ్ అధికారులను కమిషనర్ వెనుకేసుకు రావడం దేనికి సంకేతమంటున్నారు.

### చర్యలు తీసుకోవాలి..

గ్రేటర్ వరంగల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు, కట్టడాలపై చర్యలు తీసుకోవాల్సింది పోయి ఫిర్యాదు చేస్తున్న ప్రజా సంఘాల నాయకులపై అమానుషంగా ప్రవర్తిస్తున్న మునిసిపల్ కమిషనర్ పై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డి.తిరుపతి డిమాండ్ చేశారు. అక్రమ నిర్మాణదారులకు అందుకు సహకరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులకు వంత పాడుతున్న ఆమెపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ టీకే.శ్రీదేవికి పోస్ట్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతూ అక్రమాలకు అండగా నిలుస్తున్న కమిషనర్ ను వెంటనే బదిలీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నోముల కిషోర్, సహాయ కార్యదర్శి ఓ.చిరంజీవి, అశోక్, సతీష్, కుమార్, అభి తదితరులు పాల్గొన్నారు.





# క్రిస్మస్ వేడుకలకు సిద్ధం

- రంగురంగుల విద్యుత్ దీపాల్లో చర్చిలు
- ఆసియాలోనే రెండో అతి పెద్ద చర్చి

ఆసియాలోనే రెండో అతిపెద్ద చర్చిగా ఖ్యాతి గడించిన డోర్నకల్ ఎపీఫని కెథిడ్రల్ చర్చి క్రిస్మస్ వేడుకలకు సిద్ధమైంది. మిరిమిట్లుగొలిపే రంగు రంగుల విద్యుత్ దీపాల అలంకరణతో కాంతులీనుతోంది. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా బుధవారం కరుణామయుడి నిలయంలో ప్రార్థన చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో తరలి రానున్నారు. ఈ ఏడాది క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు డోర్నకల్ సీఎస్ఐ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయి. తెల్లవారుజామున నాలుగు గంటలకు మొదటి ప్రార్థనతో చర్చిలో క్రిస్మస్ వేడుకలు ప్రారంభం కానున్నాయి.

**– వరంగల్ వాయిస్, డోర్నకల్**



# చింతల్ లో అగ్ని ప్రమాదం

**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ నగరంలోని 36వ డివిజన్ చింతల్ లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంగళవారం ఒక ఇంటిలో మంటలు లేచాయి. దీంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఇందులో నివాముంటున్న యువకుడు దస్తగిరికి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో ఆయనను వరంగల్ ఎంజీఎంకు తరలించి వైద్యం అందిస్తున్నారు. అయితే దస్తగిరి కుటుంబానికి జరిగిన నష్టాన్ని మంత్రితో చెప్పి అన్ని విధాలుగా ఆదుకుంటామని సామాజికవేత్త, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ఎల్.శ్రీనివాస్ ప్రకటించారు.

# ఉదయం పాత్రికేయ మిత్ర మండలి ఏర్పాటు

- నూతన కమిటీ నియామకం
- సంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేయాలని తీర్మానం

**వరంగల్ వాయిస్, కాజీపేట :** దశాబ్ద కాలం పాటు తెలుగు పత్రికా రంగంలో వినూత్న ప్రక్రియలకు శ్రీకారం చుట్టిన ఉదయం దినపత్రికలో పాత్రికేయులుగా పనిచేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా వారంతా కాజీపేట జూబ్లీ మార్కెట్లోని ప్రభుత్వ ఐటీఐలో సమావేశమయ్యారు. సంక్షేమమే లక్ష్యంగా అడుగులు వేయాలని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా ఉదయం దినపత్రికలో పనిచేసినప్పుడు ఎదురైన అనుభవాలతో కూడిన ఒక 'స్మరణిక' ప్రత్యేక సంచిక ప్రచురించాలని నిర్ణయించారు. నగరంలోని రత్నా హోటల్ లో నిర్వహించిన తొలి సమావేశానికి రానువారు కూడా కొందరు హాజరై ఉదయంతో తమ అనుభవాలను పంచుకున్నారు. ఆ సందర్భంగా ఉదయం పాత్రికేయ మిత్ర మండలి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలి అధ్యక్షులుగా సీనియర్ జర్నలిస్ట్, జర్నలిస్టుల సంఘం జాతీయ నేత దాసరి కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అగ్రగామి వార పత్రిక సంపాదకులు కన్నా పరశురాములు, కోశాధికారిగా అచ్యుత రఘునాథ్, ఉపాధ్యక్షులుగా కూన మహేందర్, ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్, సహాయ కార్యదర్శులుగా పెండెం వేణు మాధవరావు, ముల్లంగి మోహన్ రెడ్డి,




సభ్యులుగా ఎ.రామ్మూర్తి, శర్మ, పి.వేంకటేశ్వర రావు, ఎంఎల్ఎన్.మూర్తి లను ఎన్నుకున్నారు. అదే విధంగా స్మరణికకు చైర్మన్ గా రాధాకృష్ణ, సంపాదకులుగా ఆర్.లక్ష్మణ్ సుధాకర్, సభ్యులుగా తక్కళ్లపల్లి రవీందర్, సామల సూర్య ప్రకాష్, బి.రాజమౌళిలను నియమించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలలో ఉదయం దినపత్రికకు విలేఖరులుగా పనిచేసిన 35 మంది పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ బిల్లును రద్దు చేయాలి

**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** స్థానిక వ్యవసాయ మార్కెట్ వద్ద సంయుక్త కిసాన్ మోర్చా ఎస్ కేఎం జాతీయ కార్యవర్గ పిలుపులో భాగంగా ఎస్కేఎం జిల్లా కన్వీనర్ గుజ్జు దేవేందర్ అధ్యక్షతన నూతన వ్యవసాయ మార్కెట్ జీవో బిల్లు ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో వక్తలుగా ఏఐపీకేఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి పాయం చిన్న చంద్రన్న, ఏఐకేఎంఎస్ రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు, తెలంగాణ కౌలు రైతుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి నల్లపు సుధాకర్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి మేక వీరన్న, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి ఎస్ కే బాబన్నలు మాట్లాడుతూ బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశంలో భారత వ్యవసాయ మార్కెట్ విధానంలో నూతన బిల్లును తీసుకొచ్చారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు రాసిచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అదే విధంగా ఢిల్లీ సరిహద్దులో దల్లేవాల్ జగత్ సింగ్ గత 27 రోజుల నుంచి ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్నారు. హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. వ్యాపారస్తులకు అనుకూలంగా రైతాంగానికి వ్యతిరేకంగా పరిణమించే విధంగా ఈ బిల్లు ఉందని, దీనివల్ల దేశ రైతాంగం భవిష్యత్తులో తీవ్ర ఇబ్బందులకు




గురవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి, వెంటనే ఈ బిల్లును పార్లమెంటు సమావేశాలలో ఉపసంహరించుకొని రైతాంగాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు గునిగంటి రాజన్న, జిల్లా ప్రధాన కార్యదర్శి జి సక్రు, ప్రగతిశీల రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండపల్లి వెంకటేశ్వర్లు, ముంజంపల్లి వీరన్న, కన్మంత రెడ్డి భాస్కర్ రెడ్డి, పైండ్ల యాకయ్య, పల్లా ప్రభాకర్ రెడ్డి, శివారపు శ్రీధర్, చారి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** స్థానిక శ్రీ వ్యాస ప్రతిష్టాన్ సంఘం వారి శ్రీ వ్యాస ఆవాసంలో వసతి ఉంటున్న వనవాసి గిరిజన విద్యార్థులకు, అలయన్స్ క్లబ్ ఆఫ్ వరంగల్ అధ్యక్షుడు దోమల నాగేందర్ కూతురు దోమల ధృతి పుట్టిన రోజు సందర్భంగా సుమారు 45 మంది విద్యార్థులకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్, వరంగల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ చిప్ప వెంకటేశ్వర్లు, ఇంటర్ నేషనల్ కమిటీ కో ఆర్డినేటర్స్ (ఐసీసీ) ఆదినారాయణ, ఐసీసీ కుసుమ లింగమూర్తి మాట్లాడుతూ సేవా భారతి సేవలను కొనియాడుతూ, విద్యార్థులకు విద్య ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సెక్రటరీ వడిచెర్ల లక్ష్మణ్, డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ పెంట కుమార్, మల్టిబుల్ కో ఆర్డినేటర్ గజ్జెల ఓంకార్ లింగం శాస్త్రి, మైక్రో కేబినెట్ కమిటీ మెంబర్ పరికిపండ్ల రాంబాబు, జోనల్ చైర్ పర్సన్ ఎండీ దస్తగిరి, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

## జానపద కళాకారుడు తాళ్ల రమేష్ కు సత్కారం



**వరంగల్ వాయిస్, నడికూడ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, యువ కళావాహిని, సారిపల్లి కొండలరావు సౌజన్యంతో, తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా నడికూడ మండల కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర జానపద కళాకారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి తాళ్ల రమేష్ ను రవీంద్రభారతిలో నగదు పురస్కారంతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సన్మాన కార్యక్రమంలో సభాధ్యక్షులు సాంస్కృతిక బంధు సారిపల్లి కొండలరావు, ముఖ్యఅతిథులు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డా.కేవీ రమణాచారి, గౌరవ అతిథులు సంగీత నాటక అకాడమీ చైర్మన్ డాక్టర్. అలేఖ్య పుంజాల, సాంస్కృతిక సారధి చైర్మన్ డాక్టర్ వెన్నెల, దైవజ్ఞ శర్మ హాజరై తాళ్ల రమేష్ ను నగదు పురస్కారంతో సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ మరింత ఉత్సాహంతో జానపద కళాకారులకు ఎలావేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. సంఘాన్ని రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల కళాకారులను ముందుకు నడిపిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు వంగా శ్రీనివాస్ గౌడ్, ప్రధానకార్యదర్శి సుంచు లింగయ్య, యువ కళావాహిని లంక లక్ష్మీనారాయణ, మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు విజయశ్రీ, ప్రధాన కార్యదర్శి కవితలకు రుణపడి ఉంటానని తాళ్ల రమేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 33 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# హరీష్ రావు మాటలు హాస్యాస్పదం

### ➲ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** మాజీ మంత్రి హరీష్ రావు శుభకార్య నిమిత్తం జిల్లాకు వచ్చి మీడియా అటెన్షన్ తీసుకోవడానికి ప్రయత్నం చేశారని స్థానిక ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఎద్దేవా చేశారు. ఐకానిక్ ల ఉన్న జిల్లా కారాగారాన్ని కులగొట్టింది మీరు కదా అని ప్రశ్నించారు. ప్రగతి భవన్, రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ కార్యాలయాలు నిర్మించుకున్నారు. వరంగల్ దవఖానా ఎందుకు పూర్తి చేయలేక పోయారు. మీ పదేళ్ల పాలనలో ఎంజీఎం హాస్పిటల్ వైద్యుల కొరత ఉన్నా ఎందుకు భర్తీ చేయలేదన్నారు. జిల్లాలో ఒక గుర్తింపుగా ఉన్న కారాగారం కూలగొట్టి కాలయాపన చేసి పబ్బం గడిపిన మీరు ఈ రోజు నిర్మాణాల గురించి మాట్లాడటం హాస్యాస్పదం ఉందని మండిపడ్డారు. హాస్పిటల్ నిర్మాణం పేరుతో భూమి పేపర్ పెట్టి రూ.1400 కోట్లు మహారాష్ట్ర బ్యాంకు లోన్ పొంది కమిషన్లు తీసుకున్నది మీరే కదా అన్నారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగుల నిరసనకు సంఘీభావం తెలిపే ముందు మీ పదేళ్లలో వాళ్లను రెగ్యులర్ ఎందుకు చేయలేదే చెప్పాలని అడిగారు. మీరు ముందు వాళ్లకు క్షమాపణలు చెప్పి సంఘీభావం తెలియజేయాలన్నారు. ప్రజా ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కటొక్కటిగా హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు.




మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తే ఆటో డ్రైవర్లను రెచ్చగొడుతున్నారు. రైతులకు రుణమాఫీ చేస్తే రైతు బంధు అని పక్కదారిలో రైతులను రెచ్చగొడుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి ఓర్వలేక ప్రజలను, సమాజాన్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు తప్ప ప్రజలకు మేలు చేయడం లేదని దుయ్యబట్టారు. వరంగల్ నగరానికి నువ్వు వచ్చిన కారణం ఏంటో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. పది సంవత్సరాలలో మీరు తెలంగాణను సర్వనాశనం చేశారు. ఇప్పటికి మీరు చేసిన అప్పులకు మేము వడ్డీలు కడుతున్నామన్నారు. అండర్ డ్రైనేజి ఏదీ, మాస్టర్ ప్లాన్ ఏది , ఔటర్ రింగ్ రోడ్, ఏది ? కాళోజి కళాక్షేత్రం ఎక్కడికి పోయాయి ? మీరు చేసిన అభివృద్ధి ఏది ? అని ప్రశ్నించారు. ఏ మొఖం పెట్టుకొని ప్రెస్ మీట్ పెట్టావు ? నువ్వు వచ్చిన పని ఏందీ.. నువ్వు ప్రెస్ మీట్ పెట్టి ఏం మాట్లాడుతున్నావు ? అన్నారు. మీరు మీ ప్రభుత్వం చేసిన పనులకు ప్రజలు బుద్ధి చెప్పిన ఇంకా మీరు మారరా ? అన్నారు. రెచ్చగొట్టే మాటలు మాట్లడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారు. మీ దొంగ మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని తెలిపారు.

## ఎస్సై జక్కుల పరమేశ్వర్ కు సన్మానం



**వరంగల్ వాయిస్, శాయంపేట :** శాయంపేట ఎస్సైగా నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన జక్కుల పరమేశ్వర్ ను మంగళవారం శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయం చైర్మన్ సామల భిక్షపతి మర్యాదపూర్వకంగా కలిసి పట్టు వస్త్రంతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయ చరిత్రను తెలియజేశారు.

## జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలకు కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని



**వరంగల్ వాయిస్, వరంగల్ :** జాతీయస్థాయి నెట్ బాల్ పోటీలు ఈనెల 24 నుంచి 29 వరకు చత్తీస్ గఢ్ లోని కోర్బాలో జరుగుతుండగా కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఎండీ రిజ్వాన ఈ పోటీలలో పాల్గొంటుందని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి తెలిపారు. ఈ నెలలో నెల్లికుదురులో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికవడం చాలా ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, పాఠశాల డైరెక్టర్ దాసి రజని, ఇతర అధ్యాపక బృందం, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టాభి రామాలయానికి విరాళం



**వరంగల్ వాయిస్, గణపురం :** మండల కేంద్రంలోని పట్టాభి రామాలయానికి టీచర్ బొజ్జ మంజుల–సురేందర్ దంపతులు మంగళవారం మైక్ సెట్ కోసం రూ.10116 విరాళం ఇచ్చినట్లు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు. సదరు దంపతులు వర్ధన్నపేటలో ఉపాధ్యాయ వృత్తి చేస్తున్నారని రామునికి మొక్కుబడిగా ఆ విరాళం ఇచ్చినట్లు పేర్కొన్నారు. ఇందుకుగాను ఆలయ పూజారి ముసునూరి నరేష్ ఆ దంపతులకు స్వామివారికి పూజలు చేయించి తీర్థప్రసాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మాదాసు అర్జున్, బుర్ర రాజగోపాల్, బండారు శంకర్, మూల శ్రీనివాస్, బటిక స్వామి, మాదాసు మొగిలి, భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



**వరంగల్ వాయిస్, కమలాపూర్ :** మండల కేంద్రంలో పద్మశాలి కుల నిరుపేద కుటుంబానికి చెందిన జడల రమేష్ ఇటీవల మరణించగా ప్రత్యేకంగా వారి కుటుంబానికి అండగా నిలబడుటకు సహృదయంతో ప్రముఖ వ్యాపారవేత్త స్వర్గం రవి రూ. ఐదు వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి– రవీందర్ చేతుల మీదుగా ఆ డబ్బును అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విష్ణు దాసు, వంశీధర్ రావు, అన్నార్ అశోక్ జి, కంభంపాటి ప్రసాద్, పెరుమాండ్ల పరుశరాములు, మాజీ ఎంపీటీసీ మెండు రమేష్, శనిగరపు రమేష్, వైనాల సాంబయ్య, చంద్రశేఖర్, మిట్టపల్లి సుభాష్, గూడుపు మొగిలయ్య పాల్గొన్నారు.

WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
మంగళవారం, డిసెంబర్ 24, 2024


# పార్టీ కోసం కష్టపడితే గుర్తింపు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడే వారినే కొండా దంపతులు గుర్తించి ఇష్టపడతారని కాంగ్రెస్ పార్టీ వరంగల్ సిటీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న–మురళీ గౌడ్ అన్నారు. మంగళవారం కొండా దంపతుల ఆదేశాల మేరకు గోపాల నవీన్ రాజ్ సూచనల మేరకు వరంగల్ కాంగ్రెస్ పార్టీ సిటీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న–మురళీ గౌడ్ నేతృత్వంలో 20వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుసుమ సతీష్ బిట్టు, మక్బూల్ లు కాంగ్రెస్ పార్టీ 20వ డివిజన్ మహిళా కమిటీని ఎన్నుకున్నారు. 20వ డివిజన్ మహిళా కమిటీ ఉపాధ్యక్షురాళ్లుగా రాయల పావని, బండి హైమావతి, ప్రధాన కార్యదర్శిగా కుక్కమూడి సరిత, జాయింట్ సెక్రటరీగా దుప్పటి నిర్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నారగోని స్వప్న–మురళీ గౌడ్, కుసుమ సతీష్ బిట్టు, మక్బూల్ లు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి వారు నియామక పత్రాలను అందజేశారు.

# క్రీస్తు బోధనలు అనుసరణీయం

## కలెక్టర్ రాహుల్ శర్మ



**వరంగల్ వాయిస్, భూపాలపల్లి :** జిల్లా ప్రజలకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ మంగళవారం కలెక్టర్ రాహుల్ శర్మ ఒక ప్రకటన జారీ చేశారు. ఏసుక్రీస్తు జన్మ దినాన్ని పురస్కరించుకుని జరుపుకొనే క్రిస్మస్ పండుగ క్రైస్తవులకు పరమ పవిత్రమైనదన్నారు. క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని తెలిపారు. ప్రేమను పంచడం, మంచి మనసుతో సేవ చేయడం ఎలాగో క్రీస్తు బోధనలు తెలిపాయని పేర్కొన్నారు. జిల్లా ప్రజలు పండుగను ఘనంగా జరుపుకోవాలని, జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని, ప్రజలకు ఏసుక్రీస్తు చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మెండుగా ఉండాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# టీడీపీ సభ్యత్వ నమోదు



**వరంగల్ వాయిస్, పరకాల :** వరంగల్ పార్లమెంటు పార్టీ పరిధిలోని పరకాల నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు డాక్టర్ పొగాకు జై జయరాం చందర్ విచ్చేశారు. ఈ సమావేశానికి పరకాల సీనియర్ నాయకులు తెలుగుదేశం పార్టీ మాజీ జిల్లా అధికార ప్రతినిధి దుబాసి సహదేవ్ అధ్యక్షత వహించారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి నాయకులు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ తరఫున కార్యకర్తలు సంసిద్ధంగా ఉండాలన్నారు. పార్టీ సభ్యత్వ నమోదులో భాగంగా జయరాం చందర్ వారి చేతుల మీదుగా స్థానిక మహిళలకు, పురుషులకు అనేకమంది కార్యకర్తలు వచ్చి వివిధ పార్టీల నుంచి వచ్చి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా స్థానిక నాయకుడు దుబాసి సహదేవ్ మాట్లాడుతూ రాబోయే రోజులలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయడం కోసం 22 వార్డుల్లో బూత్ కమిటీలు, వార్డు కమిటీ వేస్తామన్నారు. కష్టపడి రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీకి అధికారం అందించాలని చెప్పి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ గంధం శాంతి కుమార్, సీనియర్ నాయకులు చిదురాల రామన్న, కొత్తపల్లి శంకర్, సాంబరాజు, కృష్ణ, రాజశేఖర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# అవయవ దానం అత్యున్నతమైన దానం

## ➲ డాక్టర్ పరికిపండ్ల అశోక్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** అన్ని దానాల్లోకెల్లా అవయవ దానం అత్యున్నతమైనదని, మానవ జన్మకు మహా అవకాశమని, నేత్ర దానంతో అంధుల్లో వెలుగులు, అవయవదానంతో ఆరిపోయే ప్రాణాలకు ఆయుష్షును, దేహ దానంతో భావి వైద్యుల పరిశోధనలకు ఉపయోగ పడవచ్చునని, ప్రతి ఒక్కరూ అవయవదానానికి ముందుకు రావాలనీ తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జాతీయ ఆ వార్డు గ్రహీత డాక్టర్ పరికి పండ్ల అశోక్ పిలుపునిచ్చారు. మంగళవారం ఉర్సు కరిమాబాద్ లక్ష్మీ నగర్ బొడ్రాయి వద్ద అవయవ దాతలు సంఘం, భారతి చారిటబుల్ ట్రస్ట్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అశోక్ పాల్గొని మాట్లాడుతూ చనిపోయిన తర్వాత అవయవాలను కాల్చడం ద్వారా బూడిద పాలు, మట్టిలో పాతడం ద్వారా మట్టిపాలు చేయకుండా అవయవ దానం చేసి చిరంజీవులుగా మిగిలి పోవాలని తెలిపారు. భారతదేశంలో 12 లక్షల మంది అంధులు ఇంతవరకు



ప్రపంచాన్ని చూడలేక, నేత్ర దాతల కోసం ఎదురు చూస్తున్నారని ఆవేదన వెలిబుచ్చారు. ఈ కార్యక్రమంలో భారతి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆడెపు రాజేంద్రప్రసాద్, మల్లిపెద్ది కృష్ణశాస్త్రి, రవీందర్, సంగిశెట్టి రఘుపతి లతో పాటు స్థానికులు పాల్గొన్నారు. అనంతరం అతిథులు అవయవ దానంపై డాక్టర్ పరికిపండ్ల అశోక్ రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించి, పాల్గొన్న వారిచే అవయవదానం చేస్తామని ప్రమాణం చేయించారు.

# ప్రతి ఒక్కరూ సన్మార్గంలో నడవాలి

## ప్రభుత్వ విప్ రాంచంద్ర నాయక్



**వరంగల్ వాయిస్, మరిపెడ :** ప్రతి ఒక్కరూ యేసు చూపిన సన్మార్గంలో నడవాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్ర నాయక్ అన్నారు. మరిపెడ పట్టణంలోని భార్గవ ఫంక్షన్ హాలు లో క్రిస్టియన్ మైనార్టీలకు క్రిస్మస్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వహించిన విందు కార్యక్రమానికి ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రు నాయక్ హాజరయ్యారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమలో జిల్లా మైనార్టీ అధికారి శ్రీనివాస్, తొర్రూరు ఆర్డీవో గణేష్, తహశీల్దార్ డి.సైదులు, ఎంపీడీఓ విజయ, ఎంపీఓ సోమ్లాల్, రెవెన్యూ ఆర్ఐ శరత్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, టౌన్ అధ్యక్షులు షేక్ తాజుద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ రవి నాయక్, కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పెద్దబోయిన ఐలమల్లు, మాజీ సర్పంచ్ పానుగోతు రాంలాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి, జిల్లా మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, క్రైస్తవుల మతపెద్ద ఉప్పల జాషువా వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ జిల్లా మైనార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ.అప్సర్, మరిపెడ పట్టణ మైనార్టీ అధ్యక్షులు అజీజ్, కాంగ్రెస్ నాయకులు కారంపుడి ఉపేందర్, మాజీ సర్పంచ్ భూక్య కృష్ణ, బోర గంగయ్య, రవికాంత్, డోర్నకల్ నియోజకవర్గ ఫాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులు రామడుగు మహేందర్, ఫాస్టర్లు భాస్కర్, రామాచారీ, గుమ్మడి ప్రభాకర్, దావీద్, దేవ సాహాయం, టైటస్, దేవరాజు, మీఖాత్, జాన్ ప్రసాద్, వినయక్ కుమార్, పాల్ ఉపేందర్, మత్తయి, పీటర్, దావీద్, రావసాగర్, కృపానందం, అశోక్ పాల్, దేవరశెట్టి నిర్మలరాజ్, గంధసిరి లక్ష్మయ్య, గంధసిరి వీరభద్రం, జాటోతు సురేష్, నాయకులు, కార్యకర్తలు, మరిపెడ మండల ఫెలోషిప్, క్రైస్తవ మత పెద్దలు పాల్గొన్నారు.

# ఉద్యోగ దరఖాస్తులపైన జీఎస్టీ దారుణం



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** కేంద్ర ప్రభుత్వం ఉద్యోగ దరఖాస్తులపైన జీఎస్టీ విధించడం దారుణమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం వరంగల్ నగరంలోని శివనగర్ లో గల సీపీఐ జిల్లా కార్యాలయం తమ్మెర భవన్ లో జరిగిన పార్టీ జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా తక్కళ్లపల్లి శ్రీనివాస రావు మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు ఇవ్వడం చేతకాని కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, ఉద్యోగ నియామక దరఖాస్తులపైన జీఎస్టీ వసూలు చేస్తున్నదని విమర్శించారు. గతంలో ప్రధాని నరేంద్ర మోడీ ఏటా కోటి ఉద్యోగాలు ఇస్తామని యవతకు ఆశ చూపి ఓట్లు దండు కొని మోసం చేశారని అన్నారు. ఏటా కోటి ఉద్యోగాలు కాదుగానీ ఉన్న ఉద్యోగులను తొలగించేలా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పరం చేశారని అన్నారు. కేవలం కార్పొరేట్ కంపెనీలకు పెద్ద పీట వేసి ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఈ సమావేశానికి జిల్లా కార్యదర్శి మేకల రవి అధ్యక్షత వహించగా రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, జిల్లా సహాయ కార్యదర్శులు ఎస్ కే బాష్ మియా, పనాస ప్రసాద్, దండు లక్ష్మణ్, గన్నారపు రమేష్, బుస్సా రవీందర్, గుండె బద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఆశా బస్ జాతా పోస్టర్ ఆవిష్కరణ

- 29న జరిగే సభను జయప్రదం చేయండి
- ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి

**వరంగల్ వాయిస్, హనుమకొండ :** ఆశా యూనియన్ రాష్ట్ర బస్ జాతాను జయప్రదం చేయాలని కోరుతూ హనుమకొండ సుందరయ్య భవనంలో మంగళవారం ఆశా యూనియన్ నాయకులతో కలిసి ఆశా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాసు మాధవి సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్ బస్ జాతా పోస్టర్, కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో మాధవి, రాగుల రమేష్ మాట్లాడుతూ ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆశాలకు 18వేల రూపాయల ఫిక్స్డ్ వేతనం, పని భద్రత హామీలను అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో ఈ నెల 15 నుంచి రాష్ట్ర వ్యాప్త బస్సు జాతా ప్రారంభమైందని తెలిపారు. హనుమకొండ జిల్లా కేంద్రానికి బస్సు జాత ఈనెల 29 ఆదివారం వస్తుందని, ఈ సందర్భంగా



జిల్లా కేంద్రంలో జరిగే సభలో ఆశా వర్కర్లంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని సంక్షేమ పథకాలన్నీ కూడా ఆశా వర్కర్లకు వర్తింపజేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.పద్మ, సీహెచ్ రాజేశ్వరి, పుతిలి, సంధ్య, రమ, పద్మ, ఈసంపెల్లి శోభ, జ్యోతి, సుకన్య పాల్గొన్నారు.

5
WARANGALVOICE
www.epaper.warangalvoice.net
www.warangalvoice.net
వరంగల్ వాయిస్ Evening Daily
GRATER WARANGAL
Hanamkonda | Mahabubabad | Jangaon | Dornakal
Bhupalapaly | Mulugu | Parakala | Narsampet
Station Ghanpur | Palakurthy | Waradannapet
మంగళవారం, డిసెంబర్ 24, 2024

# యూనివర్సిటీ పదవుల్లో బీసీలను నియమించాలి

**➲ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** తెలంగాణ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయంలో బీసీల జనాభా దామాషా ప్రకారం వైస్ ఛాన్సలర్ తో పాటు ఇతర పదవుల్లో బీసీలను నియమించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకొనిచో ఊరుకునేది లేదని.. అసెంబ్లీ ముట్టడానికైనా వెనుకాడేది లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. కాకతీయ విశ్వవిద్యాలయంలోని గెస్ట్ హౌస్ లో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జి ఆరేగంటి నాగరాజు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఇప్పటివరకు నియమించిన వైస్ ఛాన్సలర్ పదవుల్లో కేవలం ముగ్గురికి మాత్రమే బీసీలకు అవకాశం కల్పించి తీవ్ర అన్యాయం చేశారని ఆరోపించారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ గా కాకుండా కనీసం వైస్ చైర్మన్ గా కూడా బీసీలను నియమించలేదని మండిపడ్డారు. ఉన్నత విద్యా మండలి వైస్ చైర్మన్ గా బీసీకి అవకాశం కల్పించకపోతే ఆ మండల ఎదుట తప్పనిసరిగా నిరసన తెలుపుతామని స్పష్టం చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం భూములు ఆక్రమణలకు గురవుతున్న పట్టించుకోవడంలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన హైడ్రాను స్వాగతిస్తూ విశ్వవిద్యాలయాల భూములను కాపాడే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. టీచింగ్ నాన్ టీచింగ్ పోస్ట్ లను భర్తీ చేయకుండా యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తున్నారని దుయ్యబట్టారు. అధికారంలోకి వచ్చిన తర్వాత యూనివర్సిటీలను బలోపేతం చేస్తామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. మెస్ బిల్లులతో పాటు పరిశోధకులకు స్కాలర్ షిప్ లను వెంటనే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బడుగు బలహీన వర్గాల విద్యార్థుల నుంచి మెస్ బిల్లులను వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ఈ విధానాన్ని వెంటనే ఆపివేయాలని కోరారు. జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే జయంతి వర్ధంతి వేడుకలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలన్నారు. బీసీ విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల కోసం త్వరలోనే ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అఖిలపక్ష విద్యార్థి కమిటీలతో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసి కార్యాచరణను రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, దాడి మల్లయ్య యాదవ్, అశోక్ గౌడ్, బోనగానియాదగిరి గౌడ్, ప్రదీప్ గౌడ్, రీసెర్చ్ స్కాలర్స్ మహబూబ్ పాషా, అభిరామ్, నాగరాజు, పృద్వి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారుల రక్షణ చట్టాలపై అవగాహన




**వరంగల్ వాయిస్, మహబూబాబాద్ :** వినియోగదారుల రక్షణ చట్టాలపై ప్రజల్లో అవగాహనా కల్పించాలని, అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీరబ్రహ్మాచారి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆఖయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ చట్టం 1986 డిసెంబర్ 24న అమలులోకి వచ్చిందని, అలాగే వినియోగుదారుల ప్రయోజనాలను పరిరక్షించడానికి వినియోగదారుల ఫోరమ్స్ చక్కగా పనిచేస్తున్నాయని అన్నారు. డిజిటల్ విధానం, వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారులకు సత్వర న్యాయం అందేలా సంఘాలు పనిచేయాలని సూచించారు. వినియోగదారులు ఆహర పదార్ధాలు, నగలు, ఇతర ఏ వస్తువైన కొనుగోలు చేసేటప్పుడు ధర, నాణ్యతా ప్రమాణాలు తెలుసుకొని కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే సత్వరమే వినయోగదారుల ఫోరమ్ లో అర్జీ దాఖలు చేసి న్యాయ పరంగా నష్ట పరిహారం పొందాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వినియోగదారుల హక్కులు, చట్టాలపై అన్ని వినియోగదారుల సంఘాలు ప్రత్యేక కృషి చేస్తున్నాయని అభినందించారు. అలాగే ప్రజలతో పాటు పాఠశాల, కళాశాల విద్యార్థులలో కూడా వినియోగదారుల చట్టాలపై చైతన్యం కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆహార తనిఖీలలో శాఖాధికారులు నిరంతరం తనిఖీలు చేపట్టాలని అన్నారు. వినియోగదారులు ఎక్కడకూడా నష్టపోకుండా నాణ్యమైన వస్తువులు కొనుగోలు చేయాలని, నకిలీ వస్తువుల మోసాల నుంచి బయట పడాలంటే వినియోగదారులలో చైతన్యం అవసరమన్నారు. వినియోగదారుల సంఘాల సూచనలు, సలహాలు తప్పక పరిగణలోకి తీసుకుంటామని తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎస్ఓ ప్రేమ్ కుమార్, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ కృష్ణవేణి, వివిధ సంఘాల అధ్యక్షులు, సుధాకర్, జానీ, విజయ్ కుమార్, శ్రీనివాస్, సత్యనారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభ్యున్నతే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**◆ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**వరంగల్ వాయిస్, తొర్రూరు:** రాయపర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం జరిగిన కల్యాణ లక్ష్మీ షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి పాల్గొని 45 మంది లబ్ధిదారులకు మంజూరై రూ. 45,00,720 ల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని వారు అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవని, వీటిని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పేదలు, రైతులు, వృద్ధులు, ఇతర వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, పార్టీ మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ఇల్లంద మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్, నాయకులు ముద్రబోయిన వెంకన్న, సమ్మయ్య నాయక్, గబ్బేట బాబు, చిర్ర మల్లయ్య, మాచర్ల ప్రభాకర్, పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, తదితరులు, పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి



**వరంగల్ వాయిస్, పరకాల :** పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారుఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ చిర్ర సతీష్ బాబు, సీఐ క్రాంతి కుమార్, పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ పర్నెం మల్లారెడ్డి, ఎస్సీ విభాగం అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి, బొచ్చు జెమిని, పరకాల, ఆత్మకూరు, దామెర, నడికూడ మండలాల పాస్టర్లు, పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు వివిధ శాఖల అధికారులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

# కేయూలో క్రిస్మస్ వేడుకలు



**వరంగల్ వాయిస్, కేయూ :** "దేవుని ఉనికిని గుర్తు చేసే పండుగ క్రిస్మస్" అని కాకతీయ యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల అన్నారు. విశ్వవిద్యాలయ విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో పరిపాలన భవనంలో దూర విద్య కేంద్ర సంచాలకులు ఆచార్య వి.రామచంద్రం, వసతి గృహాల సంచాలకులు డాక్టర్ ఎల్.పి.రాజ్ కుమార్ సమక్షంలో క్రిస్మస్ కేక్ కట్ చేశారు. ఉద్యోగులు నూతన ఉత్తేజంతో ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు ఎస్. గిడియన్, మహమ్మద్ అమీన్, ఎ.నరసింహ మూర్తి, సహాయ రిజిస్ట్రార్ సీహెచ్ ప్రణయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కరుణకు ప్రతీకగా క్రీస్తు జననం



**వరంగల్ వాయిస్, డోర్నకల్ :** డోర్నకల్ నియోజకవర్గంలోని సిరోల్, డోర్నకల్ దైవజనులు, క్రైస్తవ సోదరులు అత్యంత భక్తితో క్రిస్టమస్ పండుగ నిర్వహించాలని సిరోల్ తహసీల్దార్ శాంత కోరారు. ఈ సందర్భంగా సెయింట్ ఆగ్నస్ పాఠశాల ప్రాంగణంలో జరిగిన వేడుకల్లో ఆమె పాల్గోన్న డీటీ వీరన్నతో కలిసి కేక్ కట్ చేశారు. కరెస్పాండెంట్ అంథోని, ప్రిన్సిపల్ హెలన్ రాణి, కోటిలింగం, జనార్దన్, శ్రీనివాస్, ఖాదర్ బాబా, హరికృష్ణ, మాల్సూర్ నాయక్, పాస్టర్ హనోక్, పాస్టర్లు జెల్లా అబ్రహం, జీవి నాయక్, జీపీ కమల్, జాన్ వెస్లీ, ప్రభుదాస్, పేతురు నాయక్, శామ్యూల్, అపరంజి, ప్రభు రాజు, షాలెం, త్యాగ రాజు, జాన్సన్, ప్రభాకర్, విజయ రాజు తదితరలు పాల్గొన్నారు.

# కాశిబుగ్గలో..




**వరంగల్ వాయిస్, కాశిబుగ్గ :** వరంగల్ కాశిబుగ్గలోని బిట్స్ అశ్మక ఉన్నత పాఠశాలలో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఏసుక్రీస్తు జన్మదినానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 25న క్రిస్మస్ జరుపుకుంటారని క్రీస్తును ఆరాధించి ఆయనను కీర్తిస్తూ ఆనందించడమే క్రిస్మస్ అని అన్నారు. బైఈ సందర్భంగా విద్యార్థులు కొందరు దేవదూతలుగా, శాంతా క్లాస్ గా ముస్తాబై బహుమతులను అందజేశారు. చక్కని నృత్యాలతో అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంతోష్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏనుగల్ లో కార్డెన్ సెర్చ్



**వరంగల్ వాయిస్, పర్వతగిరి :** మండలంలోని ఏనుగల్ గ్రామంలో పోలీసులు సోమవారం రాత్రి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ప్రజలందరికీ సైబర్ క్రైమ్ గంజాయి, సంబంధిత నేరాల గురించి అవగాహన కల్పించారు. ఎటువంటి పేపర్లు లేని 20 వాహనాలను సీజ్ చేశారు. అక్రమంగా విక్రయిస్తున్న మద్యం, పొగాకు ఉత్పత్తులు అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, మామునూరు ఏసీపీ తిరుపతి, పర్వతగిరి సీఐ రాజగోపాల్, ఎస్సై ప్రవీణ్, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థినులు క్రీడల్లో రాణించాలి

## రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ గేమ్స్ ప్రారంభం



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** నల్గొండ జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి 43వ గేమ్స్ ను ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన షూటింగ్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ అధ్యక్షుడు, తొర్రూరు మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి చెడుపల్లి ఐలయ్య నల్గొండ జిల్లా అడిషనల్ ఎస్పీ, మున్సిపల్ చైర్ పర్సన్ తదితరులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంగలపెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడాకారులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచించారు. క్రీడలతో శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందన్నారు.

# కరీమాబాద్ లో క్రిస్మస్ వేడుకలు



**వరంగల్ వాయిస్, వరంగల్ :** దేశ ప్రజలందరిని సుఖ సంతోషాలతో ఉంచి ఆయురారోగ్యాలతో ఉండుటకు ఏసుక్రీస్తు దేవుని కృప కల్గగాలని 40వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. ఏసుక్రీస్తు దేవుని పుట్టినరోజు సందర్భంగా 24న ముందస్తుగా కరీమాబాద్ లోని కళాభవన్ లో శానిటరీ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలలో కార్పొరేటర్ మరుపల్ల రవి ముఖ్య అతిథిగా హాజరై కేక్ ను కట్ చేసి మాట్లాడారు. భక్తులు కోరుకున్న కోరికలు నెరవేరడం వలన చాలా మంది భక్తులు ఏసుక్రీస్తు దేవుణ్ణి ఆరాధిస్తున్నారని ఆయన అన్నారు. ఈ వేడుకలలో శానిటరీ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్, జవాన్లు పోలెపాక కొమురెల్లి, ప్రశాంత్, పారిశుధ్య కార్మికులు ఉన్నారు.

# ఇండియన్ ఎకానమీ సదస్సుకు ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడు



**వరంగల్ వాయిస్, సుబేదారి :** ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఎకనామిక్ అసోసియేషన్ 107వ సదస్సు హర్యానా రాష్ట్రంలోని కురుక్షేత్ర యూనివర్సిటీలో ఈనెల 27, 28, 29 తేదీల్లో జరుగుతుంది. ఈ సదస్సుకు కాకతీయ యూనివర్సిటీలోని అర్థశాస్త్ర విభాగం యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఇంచార్జి హెడ్ అయిన డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్, సోషియో అండ్ డెమోగ్రాఫిక్ ఫీచర్స్ అఫ్ ది పాపులేషన్–ఏ స్టడీ ఇన్ తెలంగాణ అనే అంశంపైన పరిశోధన పత్రాన్ని సమర్పించనున్నారు. డాక్టర్ శ్రీధర్ కుమార్ లోథ్ గత 15 సంవత్సరాలుగా కాకతీయ యూనివర్సిటీలో విద్యా బోధన చేస్తూ పలు జాతీయ అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పత్ర సమర్పణ చేయడం జరిగింది. వీరికి ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పుల్లా రమేష్ అభినందనలు తెలియజేశారు.

# పెన్షనర్ల సమస్యలు వెంటనే పరిష్కరిస్తాం

## ■ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**వరంగల్ వాయిస్, తొర్రూరు :** తొర్రూరు పట్టణంలోని లయన్స్ క్లబ్ లో మంగళవారం ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిథిగా పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పెన్షనర్లు యువతకు ఆదర్శమని, పెన్షనర్ల జీవిత అనుభవాలు, విలువలు, వారు సమాజానికి అందించిన కృషి ప్రతి కొత్త తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. పెన్షనర్లు సమాజానికి అందించిన సేవలు మరువలేనివని, వారి సేవలకు గౌరవంగా ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. పెన్షనర్లు తమ జీవితంలో అత్యంత కీలకమైన సమయాన్ని సమాజానికి, ప్రభుత్వ సేవలకు అంకితమిచ్చారని, వారి కృషి ఫలితంగా ఈ రోజు మన సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం పెన్షనర్ల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో వృద్ధుల సంక్షేమానికి అనేక పథకాలు అమలులో ఉన్నాయని వివరించారు. ఆసరా పెన్షన్ పథకం వంటి పథకాలు వృద్ధులకు ఆర్థిక భద్రతను అందిస్తున్నాయని, రాష్ట్రంలోని ప్రతి వృద్ధుడు ఆర్థికంగా స్వావలంబి జీవితాన్ని గడపాలనేదే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. పెన్షనర్లకు ప్రభుత్వ సేవలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని, ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తక్షణమే పరిష్కరించడానికి కట్టుబడి ఉన్నామని వివరించారు. వృద్ధులకు వైద్య సదుపాయాలను మరింత బలోపేతం చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక పథకాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. కుటుంబ విలువలు పెన్షనర్లను గౌరవించడం ప్రతి కుటుంబ సభ్యుడి బాధ్యత అని, వారు తమ జీవితాంతం అందించిన సేవలకు అందరూ కృతజ్ఞతగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ మంగళపెల్లి రాంచంద్రయ్య, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమ్యా నాయక్, తొర్రూరు పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, పెన్షనర్లు సోమిరెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు, పాల్గొన్నారు.

# ఇంటర్ వర్సిటీ పోటీలకు ఆర్ట్స్ కళాశాల విద్యార్థి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఎస్సీ (బీజడ్సీ) ఫైనల్ ఇయర్ చదువుతున్న ఎన్ రాకేష్ ఈనెల 27 నుంచి 31వ తేదీ వరకు చెన్నైలోని సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించే ఖోఖో పోటీలకు కాకతీయ యూనివర్సిటీ జట్టుకు కెప్టెన్ గా వ్యవహరిస్తున్నారని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కళాశాలలో విద్యతోపాటు క్రీడలను కూడా అధికంగా ప్రోత్సహిస్తున్నామని ఆమె తెలిపారు. ఆర్ట్స్ కళాశాల నుండి విద్యార్థులు అనేక క్రీడల్లో మంచిగా రాణిస్తున్నారని ఇప్పటివరకు అనేక బహుమతులు పొందినట్లు జ్యోతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పుల్లా రమేష్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్ విద్యార్థిని అభినందించారు.

# దివ్యాంగ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**వరంగల్ వాయిస్, హనుమకొండ :** దివ్యాంగుల ఉద్యోగ ఉపాధ్యాయ కార్యవర్గ సమావేశం మంగళవారం జిల్లా ఉన్నత పాఠశాల సుబేదారి, హనుమకొండలో బిల్ల మహేందర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ దివ్యాంగుల ఉద్యోగుల ఉపాధ్యాయుల సమస్యలు గత పది సంవత్సరాల నుండి అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని ప్రభుత్వం పరిష్కరించాలరు. ముఖ్యంగా దివ్యాంగ ఉపాధ్యాయులకు గతంలో పీఆర్సీ కమిటీ చేసిన ప్రతిపాదనన ప్రకారం అదనంగా ఏడు సెలవులకు మంజూరుకు సంబంధించిన సర్క్యులర్ ను ప్రభుత్వం వెంటనే జారీ చేయాలన్నారు. అదే విధంగాఉన్నత చదువుల నిమిత్తం ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెండు సంవత్సరాల వేతనంతో కూడిన సదుపాయం కల్పించడంతో పాటుగా దివ్యాంగ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించిన మార్గదర్శకాలలో మార్పులు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బాధ్యులు కొల్లు నర్సమ్మ, బోనగిరి రాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు వాసుదేవరెడ్డి, వి.నారాయణ రెడ్డి, కడుదుల సోమన్న, గుండు ప్రభాకర్, బొప్పి ఉమారాణి, చిగురుమామిడి రాజమౌళి, పొలసాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వీర్ బాల్ దివాస్

## ◆ హాజరైన డాక్టర్ వన్నాల వెంకట రమణ




**వరంగల్ వాయిస్, వరంగల్ :** మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సూచన మేరకు వరంగల్ నగరం కొత్తవాడలోని రైసింగ్ సన్ హైస్కూల్ లో గోవింద్ సింగ్ అధ్యక్షతన వీర్ బాల్ దివాస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు –వీర్ బాల్ దివాస్ రాష్ట్ర కో కన్వీనర్ డాక్టర్ వన్నాల వెంకట రమణ హాజరయ్యారు. అనంతరం వెంకట రమణ చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూజోరవర్ సింగ్ తొమ్మిదేళ్ల, ఫాతే సింగ్ ఆరేళ్ల ప్రాయంలో ఆడుకోవాల్సిన వయస్సులో ధర్మం కోసం నిలబడి తాత, తండ్రి స్ఫూర్తితో వారు పోరాటంలో పాల్గొన్నారు. చిన్న తనంలోనే హిందూ ధర్మం కోసం నిలబడి, ఇస్లాంలోకి మారితే రాజులుగా ప్రకటిస్తారని చెప్పినా వారు దేశం కోసం, సనాతన ధర్మం కోసం వీర మరణం పొందారు. 1704 వ సంవత్సరంలో జరిగిన సంఘటనలు గత ప్రభుత్వాలు మరిచిపోయిన మన ప్రధాని నరేంద్ర మోదీ వారి త్యాగాలను గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలకు చిహ్నంగా వీర్ బాల్ దివాస్ ను అధికారికంగా ప్రకటించారు.ధర్మం పట్ల వారి విధేయత, నమ్మకాన్ని, గొప్పతన్నాని చాటింపజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైజింగ్ సన్ పాఠశాల కరెస్పాండెన్స్ షణ్ముఖ చారి, కన్వీనర్ –వీర్ బాల్ దివాస్ వరంగల్ జిల్లా సర్దార్ గోవింద్ సింగ్, తోట సురేష్ (23వ డివిజన్ అధ్యక్షులు), భాజపా జిల్లా నాయకులు ముంద్రాతి వెంకటేశ్వర్లు (23వ డివిజన్), కొంతం సంగీత్ (12 వ డివిజన్), సాంబరాజు కమలాకర్ 26వ డివిజన్ (జిల్లా కార్యవర్గ సభ్యులు), కందకట్ల మల్లికార్జున్ (23వ డివిజన్ ఓబీసీ అధ్యక్షులు), గుంటుక శ్రీధర్ (23వడివిజన్ శక్తి కేంద్ర ఇంచార్జి), ఆడెపు దేవేందర్ (12వ డివిజన్), బీజేపీ శ్రేణులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# అలాంటి ఉద్దేశం ఇప్పుడైతే లేదు



## నెట్టింట ఇనయ సుల్తానా ఆమె ప్రియుడు ఫొటోలు వైరల్

తన తాజా ప్రియుడు గౌతమ్ కొప్పిశెట్టితో బరితెగిస్తూ ఇనయ సుల్తానా వదిలిన ఫొటోలు, వీడియోలు అప్పట్లో పెనుదుమారం రేపాయి. బీచ్‌లో.. బెడ్ రూం.. కిచెన్‌లో.. పబ్‌లో గబ్బులేపుతూ విచ్చలవిడిగా రొమాన్స్ చేసుకుంటూ వీళ్లు వదిలిన హాఫ్ న్యూడ్ ఫొటోలను చూసి బాబోయ్ ఇంత బరిస్తున్నారేంట్రా బాబూ.. వీళ్లు ఎక్కువ కాలం కలిసి ఉండే బాపతులా లేదు అని వీళ్ల సయ్యాటలపై చాలామంది సెటైర్లు వేశారు. అయితే నాలుగు నెలలు తిరిగేసరికి ఆ సెటైర్లే నిజం అయ్యాయి. తన ప్రియుడు గౌతమ్‌కి బ్రేకప్ చెప్పేసినట్టు ఉంది ఇనయా సుల్తానా. ఆమె ఈమెకి బ్రేకప్ చెప్పాడో.. లేదంటే ఈమే అతనికి బ్రేకప్ చెప్పిందో ఏమో కానీ.. తాను సింగిల్ అంటూ విరహవేదనతో రగిలిపోతున్న వరుస పోస్ట్‌లను షేర్ చేసింది ఇనయా సుల్తానా. అంతేకాదు.. తన ప్రియుడితో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నింటినీ డిలీట్ చేసి పారేసింది. అటు గౌతమ్ కూడా.. ఫైనల్‌గా బ్రేకప్ సింబల్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే.. ప్రియుడితో పెటాకులు అయ్యిందనే విషయాన్ని చెప్పకనే చెప్పింది. ప్రస్తుతం ఇనయా సుల్తానా.. ఇయర్ ఎండిరగ్ కావడంతో ఫారిన్ ట్రిప్‌లో ఉన్నట్టు ఉంది. అక్కడ హోటల్స్ రూం నుంచి ఫొటోలు, వీడియోలు వదలుతుంది. సింగిల్ గర్ల్.. సింగిల్ గర్ల్ అని. దీంతో మేం ముందే ఊహించాం కదా.. ఇలాంటిదేదో జరుగుతుందని. మీ రెచ్చిపోవడాలు చూసిన తరువాత.. బుద్ధిన్నోడు ఎవడూ కూడా మీరు కలిసి ఉంటారని మాత్రం అనుకోరు. చివరికి అదే అయ్యింది. ఇంతకీ తమ్ముడు (గౌతమ్) కనిపించడం లేదు.. బ్రేకప్ చెప్పేశావా? చెప్పే ఉంటావ్‌లే’ అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. ఇక ఇనయా, గౌతమ్‌లు ఆ మధ్య గోవా వెళ్లి.. బెడ్ రూంలో హాఫ్ న్యూడ్‌గా ఉండి.. రొమాన్స్ చేసుకుంటూ ఆ ఫొటోలను సోషల్ మీడియాలో వదిలారు. ఇవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. కేవలం మీ బంధం బెడ్ రూం వరకేనా? పెళ్లి గట్రాలు ఏమైనా ఉన్నాయా? అని యాంకర్ శివ లాంటోడు ఓ ప్రశ్న వేయగా.. అప్పట్లోనే ఈ యవ్వారం కొన్నాళ్ల వరకే అనేట్టుగా సమాధానం ఇచ్చాడు ఇనయ ప్రియుడు గౌతమ్. పెళ్లా.. అబబ్బే.. అలాంటి ఉద్దేశం మాకు ఇప్పుడైతే లేదు. అయినా మేమిద్దరం చిన్నపిల్లలం. మా గోల్స్ అచీవ్ చేసిన తరువాత పెళ్లి చేసుకుంటేనే మాకు సంతృప్తి.. అప్పటి వరకూ మాకు ఇదే తృప్తి’ అని అన్నాడు గౌతమ్.

# మార్క్స్‌తో రాబోతున్న కిచ్చా సుదీప్

విక్రాంత్ రోన

ఈగ ఫేం, కన్నడ స్టార్ యాక్టర్ కిచ్చా సుదీప్ విక్రాంత్ రోన తర్వాత ప్రేక్షకుల ముందుకు రాబోతున్న చిత్రం మాక్స్. విజయ్ కార్తికేయన్ డైరెక్ట్ (డెబ్యూ) చేస్తున్న మాక్స్ మూవీ టైటిల్ టీజర్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రం డిసెంబర్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ తాజాగా మూవీ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. మా పొలిటికల్ కెరీర్‌కు ఈ రాత్రి చాలా ఇంపార్టెంట్.. అంటూ సాగే డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్. సార్ మా అమ్మాయి కనబడటం లేదండి.. ఒక్కతే కూతురు సార్ అని ఓ తల్లి వేడుకుంటోంది. ఈ ఒక్క రోజు రాత్రే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపడుతాం. సేవ పేరుతో రాజకీయాల్లోకి వచ్చే ప్రతీ పకోడిగాడు సమాజసేవకుడే.. మొత్తం క్లీన్ చేద్దాం.. అంటూ సాగుతున్న సంభాషణలు సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఇప్పటికే లాంచ్ చేసిన మాక్స్ గ్లింప్స్‌లో.. రాబోయే వాళ్ళు అగ్ని పర్వతం నుంచి తప్పించుకోవచ్చు. భూకంపం నుంచి తప్పించుకోవచ్చు.. తుఫాన్ నుంచి తప్పించుకోవచ్చు. సునామీ నుంచి కూడా తప్పించుకోవచ్చు కానీ వీడితో పెట్టుకుంటే సావు లేని వరంతో పుట్టినోడు కూడా చచ్చిపోతాడు.. అంటూ కిచ్చాసుదీప్ క్యారెక్టర్‌ను ఎలివేట్ చేసే సన్నివేశాలు సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి.



## మరోసారి కెమెరాకు చిక్కిన విజయదేవరకొండ, రష్మిక


టాలీవుడ్ స్టార్ నటులు విజయ్ దేవరకొండ–రష్మిక మందన్న ప్రేమలో ఉన్నారంటూ గత కొంతకాలంగా వార్తలొస్తున్న విషయం తెలిసిందే. ‘గీత గోవిందం’ ‘డియర్ కామ్రేడ్’ చిత్రాల్లో కలిసి నటించిన ఈ జంట పర్సనల్ లైఫ్‌లో చాలా సన్నిహితంగా ఉంటారు. ఇరు కుటుంబాల మధ్య కూడా చక్కటి స్నేహసంబంధాలున్నాయి. ఈ నేపథ్యంలో వీరిద్దరి లవ్ ఎఫైర్‌పై అనేక కథనాలొచ్చాయి. అయితే తాము కేవలం స్నేహితులం మాత్రమేనని, తమ మధ్య ఎలాంటి ప్రేమబంధం లేదని ఈ తారలిద్దరూ అనేక సందర్భాల్లో వివరణ ఇచ్చారు. అయితే తాజాగా వీరిద్దరూ కలిసి వెళుతున్న వీడియోలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. తాజాగా ఈ జంట ముంబయి విమానాశ్రయంలో తళుక్కున మెరిసింది. సోమవారం రాత్రి ఇద్దరూ కలిసి ఎయిర్‌పోర్ట్‌లో కనిపించగా.. కెమెరాలు క్లిక్ మనిపించాయి. మొదట రష్మిక ఎయిర్‌పోర్ట్‌కి వచ్చి మీడియాకి ఫోజులిచ్చింది. అనంతరం కాసేపటికే మరో కారులో నుంచి విజయ్ దేవరకొండ దిగాడు. వీరిద్దరూ క్రిస్మస్, న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం విదేశాలకు వెళుతున్నట్లు సమాచారం. సినిమాల విషయానికి వస్తే.. విజయ్ ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో ఒక సినిమా చేస్తున్నాడు. పుష్ప 2 ది రూల్ హిట్ అందుకున్న రష్మిక ప్రస్తుతం విక్కీ కౌశల్‌తో చావా అనే సినిమాలో నటిస్తుంది.




## బాలకృష్ణతో వెంకటేశ్ సందడి..

నందమూరి బాలకృష్ణ వ్యాఖ్యతగా వ్యవహరిస్తున్న సూపర్ హిట్ టాక్ షో ‘అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే’. ఇప్పటికే మూడు సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో నాలుగో సీజన్‌లో అడుగుపెట్టిన విషయం తెలిసిందే. నాలుగో సీజన్‌లో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడు, అల్లు అర్జున్, తమిళ నటుడు సూర్యలతో పాటు నవీన్ పొలిశెట్టి తదితరులు వచ్చి సందడి చేశారు. ఇప్పుడు తాజాగా ఈ షోకి వెంకీ మామ రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం ‘సంక్రాంతికి వస్తున్నాం’. ఈ సినిమా వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ప్రమోషన్స్‌లో భాగంగా.. వెంకటేశ్ ‘అన్‌స్టాపబుల్ విత్ ఎన్‌బీకే’షోకి వచ్చి సందడి చేశాడు. వెంకటేశ్‌తో పాటు అన్న సురేష్ బాబు, దర్శకుడు అనిల్ రావిపూడి కూడా వచ్చి అల్లరి చేశారు. కాగా ఈ వీడియోను మీరు చూసేయండి.

## దుబాయ్ వెళ్లింది నిజమేనా...?



మంచు ఫ్యామిలీల్లో వివాదాలు పోలీసు కేసులు, సమన్లు నేపథ్యంలో మోహన్ బాబు దుబాయ్ వెళ్లిపోయినట్లుగా సమాచారం. ముందస్తు బెయిల్‌కు హైకోర్టు నిరాకరించడం, కోర్టు ఇచ్చిన రిలీఫ్ మంగళవారంతో ముగియనున్న తరుణంలో ఆయన ముందు జాగ్రత్తగా దుబాయ్ వెళ్లినట్లుగా ఫిల్మ్‌నగర్‌లో టాక్ వినిపిస్తోంది. గతంలో హైకోర్టు పోలీసులు ఇచ్చిన నోటీసుపై 24వ తేదీ వరకూ స్టే ఇచ్చింది. ఈ అంశంపై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం లేదు. ఆయన ముందస్తు బెయిల్ తిరస్కరింతడంతో అరెస్టు నుంచి రక్షణ కల్పించే అవకాశాలు లేవు. మోహన్ బాబు ఇప్పటికే అజ్ఞాతంలో ఉన్నారు. ఆయన తన వద్ద ఉన్న గన్‌లను పోలీసులకు సరెండర్ చేశారు. కానీ హత్యాయత్నం కేసు మాత్రం బలంగా నిలబడిరది. పోలీసులు ఈ విషయంలో సీరియస్‌గా ఉన్నారు. కుటుంబ పరమైన సమస్యల్లో కేసులు నమోదు చేయడానికి పోలీసులు సిద్ధంగా లేరు. అందుకే ఇప్పటి వరకూ వారి కుటుంబ గొడవల విషయంలో ఎలాంటి ఫిర్యాదు వచ్చినా కేసు నమోదు చేయలేదు. కానీ మీడియా ప్రతినిధి పై దాడి కేసు మాత్రం ఆయనకు సమస్యగా మారింది. పోలీసులు ఎప్పుడు వచ్చి అరెస్ట్ చేస్తారోనని భయంతో అందుబాటులో లేరని తెలుస్తోంది. ఆయన దుబాయ్ వెళ్లారని.. సన్నిహితులు చెబుతున్నారు. దుబాయ్ వెళ్లి వచ్చారని, పోలీసులకు అందుబాటులో ఉంటారని ఆయన తరపు లాయర్లు చెబుతున్నారు. అరెస్టు ముప్పు ఉంటే మాత్రం తదుపరి న్యాయపరమైన అవకాశాలను ఉపయోగించుకునే వరకూ ఆయన బయటకు వచ్చే అవకాశం లేదు. ఆయన ఆస్పత్రిలో బాధితుడిని పరామర్శించి మరో తప్పు చేశారని పోలీసు వర్గాలు చెబుతున్నాయి.



# శుచి, శుభ్రతకు మారుపేరు..

# రత్నా హోటల్



- ఫ్యామిలీ రెస్టారెంట్ గా గుర్తింపు
- 1993నుంచి సేవలు
- క్వాలిటీతో ప్రజలకు చేరువ
- 2011లో బెస్ట్ రెస్టారెంట్ గా స్టేట్ అవార్డ్

**వరంగల్ వాయిస్, వరంగల్ :** వరంగల్ మహా నగరంలో ఎన్నో హోటల్లు పుట్టుకొచ్చినా పోచమ్మమైదాన్ లోని రత్నా హోటల్ కు ఉన్న గుర్తింపే వేరు. 1993 డిసెంబర్ 23 న ప్రారంభమైన ఈ హోటల్ గత 32 సంవత్సరాలుగా కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తూ అందరితో శభాష్ అనిపించుకుంటుంది. అతిథులకు ప్రపంచ స్థాయి సౌకర్యాలు కల్పిస్తూ నగరంలోనే మేటిగా గుర్తింపు పొందుతోంది. తాను వ్యాపార రంగంలో ఎదిగిన ప్రాంతంలోనే ప్రజలకు మెరుగైన సౌకర్యాలతోపాటు, రుచికరమైన వంటకాలు అందించాలన్న సంకల్పంతో కీర్తి శేషులు ముప్పిడి నర్సింహా రెడ్డి ఏర్పాటు చేసిన రత్నా హోటల్ ఇంతింతై వటుడింతై అన్నట్లుగా దిన దినాభివృద్ధి చెందుతూ నగర ప్రజలతోపాటు రాష్ట్ర వ్యాప్తంగా మంచి గుర్తింపు తెచ్చుకుంది. కుటుంబ సమేతంగా వచ్చే వారు ఆహ్లాదకరంగా భుజించి పోవాలన్న సంకల్పంతోనే మెరుగైన ఏర్పాట్లు చేశారు. పాన్, గుట్కా, సిగరెట్ వాసనలు రాకుండా జాగ్రత్త పడ్డారు. అందుకే హోటల్ లో పాన్ షాప్ కూడా లేకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. అదేవిధంగా రెండు ఏసీ బంకెట్ హాల్స్, 49 రూమ్స్ తో అత్యాధునిక సౌకర్యాలు కల్పించడంలో హోటల్ యాజమాన్యం ప్రత్యేక చొరవ చూపుతోంది. అదే విధంగా ప్రతి రెండేళ్లకు ఒక సారి ఆధునీకరిస్తూ అందరి చేత గుర్తింపు పొందుతోంది. శుచి, శుభ్రతకు మారుపేరుగా నిలుస్తోంది.



### కుండ బిర్యానీకి ప్రత్యేకం..

రత్నా హోటల్ అనగానే అందరికీ మొదట గుర్తుకు వచ్చేది కుండ బిర్యానీనే. ఈ బిర్యానీకి వరంగల్ జిల్లాలోనే రత్నా హోటల్ ఫెమస్ అని చెప్పవచ్చు. కుండ బిర్యానీ కావాల్సిన వారు అడ్వాన్స్ బుకింగ్ చేసుకుంటారంటే దానికి ఉన్న క్రేజ్ చెప్పవచ్చు. క్వాలిటీలో ఏ మాత్రం కాంప్రమైజ్ కాకుండా సరసమైన ధరల్లో ఇక్కడ బిర్యాణీలు అందుబాటులో ఉంచారు. అదే విధంగా సౌత్ ఇండియా తాళికి ఈ రెస్టారెంట్ పెట్టింది పేరు. ఏసీ నాన్వెజ్.. వెజ్ రెస్టారెంట్ లు వేర్వేరుగా ఉన్నాయి. అదే విధంగా నో బార్..నో పాన్ షాప్ కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి వచ్చేందుకు నగర ప్రజలు మక్కువ చూపుతున్నారు.

Biryani Festival
22-12-2024 to 02-01-2025

| CHICKEN | |
|---|---|
| Murgh Nawabi Biryani | 450/- |
| Spl. Murgh Nawabi Biryani | 450/- |
| Murgh Kheema Biryani | 470/- |
| Chicken Lollypop Biryani (4 Pcs) | 490/- |
| Butter Chicken Biryani | 475/- |

| MUTTON | |
|---|---|
| Ghosh Nawabi Biryani | 550/- |
| Spl. Mutton Biryani | 525/- |
| Mutton Kheema Biryani | 575/- |
| Mutton Fried Biryani | 525/- |
| Guntur Gosh Biryani | 550/- |

| FISH | |
|---|---|
| Ginger Biryani | 585/- |
| Apollo Fish Biryani | 585/- |
| Fried Fish Biryani | 585/- |
| Fish Strip Biryani | 585/- |

| PRAWNS | |
|---|---|
| Butter Prawn Biryani | 550/- |
| Spl. Prawn Biryani | 500/- |
| Royyala Vepudu Biryani | 550/- |

| VEG. BIRYANI | |
|---|---|
| Taj E-Subz Biryani | 350/- |
| Zailkedaar Panner Biryani | 400/- |
| SupZ -E- Biryani | 350/- |
| Spicy Zailkedaar Panner Biryani | 425/- |


Merry Christmas
Happy New Year 2025
HOTEL RATNA
A luxury Hotel with Boarding & lodging
MG Road, Pochammaidan, Warangal. (TG) © 701336441
We Accept Outdoor Catering Services: 9014715998

### క్రిస్మస్ సందర్భంగా..

వరంగల్ నగర సందర్శనార్థం వచ్చే ప్రముఖులు, వివిధ పనులపై వచ్చే వ్యాపారులు, రాజకీయ నాయకులు బస చేసేందుకు తొలి ప్రాధాన్యం రత్నా హోటల్ కే ఇస్తున్నారు. అంటే గల్లీ నుంచి ఢిల్లీ వరకు అనేక మంది ప్రముఖులు, అనేక మంది సినీ యాక్టర్స్ మెచ్చిన ఫుడ్ రత్నా రెస్టారెంట్ లో అందుబాటులో లభిస్తోంది. ఇక టిఫిన్స్ విషయంలో రత్నా హోటల్ ను మించిన హోటల్ లేదంటే అతిశయోక్తి కాదు. గెస్టులకు కంప్లమెంటరీ బ్రేక్ ఫాస్ట్ అందిస్తూ మరింత చేరువ అవుతున్నారు. రంజాన్.. క్రిస్మస్ సమయంలో స్పెషల్ బిర్యానీలను అందుబాటులోకి తెచ్చి సరమసమైన ధరల్లో అందిస్తూ వారికి స్వాగతం పలుకుతున్నారు. నో కలర్స్.. నో ప్రొజాన్, ప్రెష్ కూరగాయలు, నాన్ వెజ్ కావడంతో 2011లో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా బెస్ట్ రెస్టారెంట్ గా స్టేట్ అవార్డ్ అందుకున్నారు. క్రిస్మస్, నూతన సంవత్సరం సందర్భంగా ఈ నెల 22 నుంచి జనవరి 2వ తేదీ వరకు రత్నా రెస్టారెంట్ లో బిర్యాని ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు.




Recieving Award for excellance in catagory of best Restaurant for the year 2010-2011.ON 27-09-2011 with Honourable of Chife Minster of A.P sri N.KIRAN KUMAR REDDY



# అమిత్ షాను భర్తరఫ్ చేయాలి

**వరంగల్ వాయిస్, హనుమకొండ/వరంగల్ :** దేశంలో అన్ని మతాలు, కులాలను గౌరవించే సంస్కృతిని దెబ్బతీసే విధంగా బీజేపీ వ్యవహరిస్తోందని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ని అవమానించే విధంగా కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుతో కలిసి స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హనుమకొండ అంబేద్కర్ సర్కిల్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి నిరసన తెలిపారు. అనంతరం హనుమకొండ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ప్రతీ ఒక్కరూ స్వేచ్ఛగా జీవించే హక్కు రాజ్యాంగం కల్పించిందని గుర్తు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ సబ్బండ వర్గాలకు ఆరాధ్య దైవమని తెలిపారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా అధికార మధంతో మాట్లాడుతున్నారని, అయన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. ప్రధాని మోడీ స్పందించి వెంటనే అమిత్ షాతో దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పించాలని, మంత్రి వర్గం నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, ఇతర కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### వరంగల్ లో..

ఏఐసీసీ, పీసీసీ ఆదేశాల మేరకు వరంగల్ కాశిబుగ్గ సెంటర్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, కూడా చైర్మన్ ఇనగాలా వెంకట్రాంరెడ్డి పాల్గొని అమిత్ షాకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత కాశిబుగ్గ సెంటర్ లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించారు. ఈ కార్యక్రమంలో 25 డివిజన్ కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను రవి, ఎండి మస్తాన్, జన్ను శ్యామ్, గోరంటల రాజు, కరాటే ప్రభాకర్, వరంగల్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పరమేష్, జనరల్ సెక్రటరీ కుసుమ వరుణ్, తూర్పు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సలీమ్, నాయకులు అందే సునీల్, బండారి సదానందం, ఎండి ఇమ్రాన్, ఈసంపల్లి ప్రభాకర్, జన్ను ఆదాం, మహిళా కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.








## స్థిరమైన వ్యవసాయానికి పునాది

# నేషనల్ ఫార్మతాన్-2024

**వరంగల్ వాయిస్, గుడివాడ :** స్థిరమైన వ్యవసాయానికి నేషనల్ ఫార్మతాన్–2024 పునాది అని పలువురు కొనియాడారు. ఫార్మ వేదికగా నాగరత్నం నాయుడు నిర్వహించిన ఈ కార్యక్రమంలో 1,000 మంది విద్యార్థులు, 200 మంది రైతులు, 200మంది వినియోగదారులతోపాటు 10 ప్రఖ్యాత కంపెనీలకు చెందిన ప్రముఖులు పాల్గొనడం ద్వారా అద్భుత విజయాన్ని సాధించింది. ఈ కార్యక్రమంలో ఏవి సొల్యూషన్స్ వ్యవస్థాపకుడు వేణు గోపాల్, ఆతిథ్య ఆహ్వానకర్త నాగరత్నం నాయుడు, ఎస్వీఆర్ గ్రూప్ చైర్మన్ వెంకట రెడ్డి, స్థిరమైన అభివృద్ధి నిపుణుడు డా. మురళీధరన్ ఆచార్య, అగ్రి నాయకుడు పి.విజయ గోపాల్ రెడ్డి, పర్యావరణ, అభివృద్ధి నిపుణుడు ప్రొఫెసర్ డి.నరసింహ రెడ్డి, సీబీఐటీ వ్యవస్థాపకుడు భాస్కర్ రెడ్డి దాసరి పాల్గొన్నారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY GADDAM KESHAVA MURTHY, PRINTED AT MANIKANTA GRAPHICS, H.NO.4-10-121, KUMARPALLY, HANAMKONDA, WARANGAL URBAN DISTRICT-506001, TELANGANA STATE, PUBLISHED AT H.NO. 4- 7-138/1, KUMARPALLY, HANAMKONDA, WARANGAL.-506001. WARANGAL URBAN DISTRICT, TELANGANA STATE.
EDITOR : GADDAM KESHAVA MURTHY. RNI NO: TELTEL/2021/80377, PHONE NO : 8008794162, MAIL ID : gaddamkeshavamurthy@gmail.com